


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక


సంపుటి : 9 సంచిక : 213

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 6 జనవరి 2026


## ప్రపంచంలోనే తెలుగు జాతి గొప్ప శక్తిగా ఎదగాలి

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ప్రపంచ నమూనాగా తెలుగు రాజధాని అమరావతి
- భాష, సాహిత్య,సాంస్కృతిక కార్యక్రమాలకు వెళ్లే కళాకారులకు, కవులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం
- తెలుగు మహా సభల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ వెసలుబాటు
- సంక్రాతికి పల్లె బాట








**విజయవాడ, కలంకౌంటర్ :** సంక్రాంతి కన్నా ముందొచ్చిన అమ్మ భాష పండుగ తెలుగు మహాసభలు తెచ్చిన ఆంధ్ర సారస్వత పరిషత్ కు అభినందనలు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.. ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నందుకు భవిష్యత్ లో అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం అందిస్తామని హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. తెలుగు నేల తనైంతో ఇచ్చిందని, తెలుగు ప్రజలు ఎంతో గౌరవించారని, తెలుగు జాతికి ఋణపడి ఉంటా అని నారా చంద్రబాబు నాయుడు ఉద్వేగంగా చెప్పారు. సోమవారం ప్రపంచ తెలుగు మహాసభల ఆంధ్రమేవ జయతే సభలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన జాతిగా తెలుగు వారు ఉండాలని, గొప్ప సంకల్పంతో అందరూ కృషి చేయాలని కోరారు. ప్రపంచానికి ఒక నమూనాగా తెలుగు రాజధాని అమరావతిని తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు వద్దని, అభివృద్ధి చెందేందుకు తెలుగు వారు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. తెలుగు భాషకు రెండు రాష్ట్రాలు ఉండటం ఎంతో గర్వకారణం అని, రెండు రాష్ట్రాలు ఆర్ధిక, రాజకీయ, సాంస్కృతిక పరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కవిత్రయం, అష్టదిగ్గజ కవులు ఎందరో మహానుభావులు తెలుగు వైభవాన్ని చాటి చెప్పారని కొనియాడారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్ అని, తెలుగు భాష కు ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు లాంటి మహనీయులను తెలుగు గడ్డ ఎన్నటికీ మరచిపోదని చంద్రబాబు అన్నారు. ఘన చరిత్ర కలిగిన తెలుగు భాష ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ భాష ఎక్కువ తక్కువ కాదని, పొరుగు భాషలను ప్రేమిస్తూనే మాతృ భాషను కాపాడుకోవాలని కోరారు. తెలుగు యాప్ లను ఉపయోగించుకుని ప్రతి ఒక్కరూ అభివృద్ధి దిశగా కృషి చేయాలని కోరారు. మహాసభలకు హాజరైన తెలుగు టీచర్లకు ఆన్ డ్యూటీ గా పరిగణిస్తున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగు యూనివర్సిటీ పేరు పొట్టి శ్రీరాములు పేరుపైనే కొనసాగించనున్నట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చే కళాకారులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పిస్తాం అని ప్రకటించారు. సంక్రాంతి పండుగ రోజు తెలుగు వారు పల్లె బాట పట్టి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పెళ్ళి తరువాత విడాకుల మాట రాకూడదని, విలువలతో కూడిన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా తపాళా శాఖ రూపొందించిన తెలుగు మహా సభల ప్రత్యేక పోస్టల్ కవర్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించి తొలి కవర్ ను గవర్నర్ అశోక గజపతి రాజుకు అందించారు. గోవా గవర్నర్ పూసపాటి అశోక గజపతి రాజు మాట్లాడుతూ మానవీయ విలువలు, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని, భావి తరాలకు సరైన దిశలో అందించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాష పరి వ్యాప్తి, రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలని, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధునిక యుగంలో కొత్తదనాన్ని స్వాగతిస్తూనే విలువలు సంప్రదాయాలు కాపాడుకోవాలని, ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి పెమ్మసాని

- 2లో

## అంగరంగ వైభవంగా సేవారత్న జన్మదిన వేడుకలు




**విజయవాడ,కలంకౌంటర్ :** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షమ సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్, జర్నలిస్టుల సంక్షమ సంఘం నాయకులు రవికుమార్, చలపాటి రవికుమార్, పూసర్ల రాజా,గోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉడత్తు కిషోర్, కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సన్నిధి సాయి శ్రీనివాస్, ఐ వి ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంట్రప్రగడ వీరాంజనేయులు, జర్నలిస్టుల సంక్షమ సంఘం నాయకులు చక్కా కేశవరావు, గొంట్ల కృష్ణ, కోటేశ్వరరావు, అప్పన రాజా, ఆదిత్య ప్రసాద్, మహేష్, దివ్వెల సతీష్, కారంపూడి సాయి, సుభాష్, మాదుగుల శ్రీనివాస్,పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.









# అంబటి కి ఘన నివాళులు...



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** విద్యుత్ శాఖలో 36 సంవత్సరాలు పని చేసి చేసి, 1104 యూనియన్ అధ్యక్షులుగా విద్యుత్ శాఖ ఉద్యోగుల హక్కులను కాపాడిన అంబటి వీరయ్య సేవలు మరువలేనివని సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు.. సోమవారం అంబటి వీరయ్య ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని భాస్కరపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు మన్ననలు పొంది విశాఖ పట్నం తుఫాను సందర్భంగా అత్యవసర విద్యుత్ సేవలు పునరుద్ధరించడంలో అంబటి సేవలు మరువలేనివి అని అన్నారు. పదవి కే వన్నె తెచ్చే విధంగా నీతి నిజాయితీతో ఉద్యోగ నిర్వహణ చేసిన అధికారిక మంచి పేరు సంపాదించారని అంబటి తన తదుపరి తరం ఉద్యోగులకు మార్గదర్శకుడని కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తోట సత్యనారాయణ, న్యాయవాది కంచర్లపల్లి దేవేంద్ర ప్రసాద్ కార్పొరేటర్ సి. నాగరాజు 12వ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ పళనియ్యప్ప రెడ్డి కోటి, అంబటి వీరయ్య కుమారులు అంబటి రామకృష్ణ అంబటి రఘు, విద్యుత్ శాఖ మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు

# గుడ్లూరులో పరిశుభ్రతపై బాధ్యత లేదా ?

- రోడ్ల వెంబడి అంతా చెత్తా చెదారమేనా !
- మండిపడ్డ ఎమ్మెల్యే ఇంటూరి





**గుడ్లూరు, కలంకౌంటర్ :** మండల కేంద్రంలో రోడ్ల వెంబడి చెత్త, ఇతర వ్యర్థాలు తొలగించడంలో పంచాయతీ కార్యదర్శి, అధికారులు బాధ్యతగా పనిచేయడం లేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి, స్వచ్ఛ గ్రామపంచాయతీ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం గుడ్లూరు వచ్చిన ఎమ్మెల్యే, రోడ్డుకు రెండువైపులా అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించారు. అనంతరం జరిగిన గ్రామసభలో పారిశుద్ధ్యంపై అధికారులను నిలదీశారు. వ్యాపారస్తులు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ వారికి అందజేయాలని కోరారు. సంక్రాంతి పండుగలోపు గుడ్లూరులో రోడ్లన్నీ శుభ్రంగా ఉండేలా చూడాలని కార్యదర్శిని ఆదేశించారు. లేకుంటే ఈసారి కలెక్టర్ తో గుడ్లూరులో కార్యక్రమం పెట్టించి, అధికారులు తీరుపై ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు. పంచాయతీల్లో పారిశుధ్యం కోసం 15 ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావు తెలిపారు. గుడ్లూరు పంచాయతీ ఖాతాలో 28 లక్షల రూపాయల నిధులు ఉన్నాయని, చెత్త, రోడ్ల వెంబడి పిచ్చిమొక్కలు తొలగించేందుకు ఆ నిధులు ఖర్చు చేయాలని సూచించారు. వికసిద్భారత్ జి రాంజీ కార్యక్రమం కింద పల్లెల్లో ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. ఏడాదికి 125 పని దినాలు కల్పిస్తుందని చెప్పారు.అంతకుముందు చెత్త తరలించేందుకు కొనుగోలు చేసిన ఈ-ఆటో రిక్షను ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించి, స్వయంగా నడిపారు. గ్రామ సభలో మహాత్మా గాంధీ చిత్రపటానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు, సర్పంచ్ పాలకుర్తి శంకర్, డిప్యూటీ ఎంపీడీవో జివిస్దబ్ల్యూ ఇతర నాయకులు పాల్గొన్నారు..

# ఉద్యాన రంగంపై సమగ్ర సమీక్ష

## అధికారులకు కీలక సూచనలు చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, కలంకౌంటర్ :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ డాక్టర్ కే. శ్రీనివాసులు, సీనియర్ ఆఫీసర్లు ఎం. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏపీఎంఐపి సీబీ హరినాథ్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ (ఎంఐ) డిహెచ్ అశోక్ కుమార్, జాయింట్ డైరెక్టర్ (ఆయిల్ పామ్) లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మామిడి పూత, పిందె దశలో తెగుళ్ల నివారణకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కోకోతో పాటు అన్ని పంటల ధరలపై ముందస్తు అంచనాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాబోయే మిరప సదస్సులో రైతులు మరియు భాగస్వాములతో కలిసి సాగు పద్ధతులు, రేట్లు, నాణ్యత ప్రమాణాలపై విస్తృత చర్చలు నిర్వహించాలని ఆదేశించారు.

# రాష్ట్రంలో లోఓల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

## – రాష్ట్ర ఇంధన శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** రాష్ట్రంలో లోఓల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తును పెద్ద ఎత్తున అందించేందుకు, రైతులకు ఉదయం పూటనే సౌర శక్తితో 9 గంటల విద్యుత్తును సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారుసోమవారం ఉదయం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో గన్నవరం విమానాశ్రయ పరిధిలో ఏపీ ట్రాన్స్కో నిధులతో నిధులు 30.65 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 132/33 కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర మంత్రివర్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయనంద్ , ప్రభుత్వ విప్ గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, సి పి డిసి ఎల్. సి ఎం డి పుల్లారెడ్డి, ఏపీ ట్రాన్స్కో జే యం డి సూర్య సాయి ప్రవీణ్ చంద్, కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ లతో కలిసి శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కంట్రోల్ గదిని ప్రారంభించారు. తదుపరి మంత్రివర్యులు స్విచ్ ఆన్ చేసి సబ్ స్టేషన్కు విద్యుత్ సరఫరా జరిగేలా చేశారు. తదనంతరం మంత్రివర్యులు కంట్రోల్ విభాగంతో పాటు ఆక్సిలరీ, కమ్యూనికేషన్ గదులు పరిశీలించారు. తదుపరి విద్యుత్ ఉపకేంద్రం ప్రాంగణంలో మంత్రివర్యులతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ విప్, సిఎండి, జెఎండి, సంయుక్త కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ రూపొందించిన డైరీలను క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్టేషన్ ఉపగేంద్రం ఏర్పాటుతో చుట్టుపక్కల ఉన్న రైతులకు, విమానాశ్రయానికి లో వోల్టేజ్ సమస్య తీరుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మే-రకు ప్రజలపై ఎలాంటి విద్యుత్ చార్జీల వారము మోకకుండా , రాష్ట్రంలో ఎక్కడా కూడా లో వోల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ ఉపకేంద్రాలు, విద్యుత్ లైన్లు పెద్ద ఎత్తున నిర్మించే దిశగా పనిచేస్తున్నామన్నారు.ఇదివరకు లైన్ లాస్ 16 నుంచి 18 శాతం ఉండేదని దాన్ని నేడు 11 శాతానికి తగ్గించామన్నారు. రానున్న రోజుల్లో ఇంకా తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు ప్రభుత్వం ఎటువంటి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలు పెంచదంటూ ప్రజలపై భారం మోపే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.కొత్తగా విమానాశ్రయాలు వ్యాపార సంస్థలు నిర్మాణం జరుగుతున్నందున రోజురోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని 75 వేల వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు.గత ప్రభుత్వం విద్యుత్ను బయట నుండి కొనుగోలు చేయడంతో 9 నుంచి 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు తమ 5 సంవత్సరాల కాలంలో ట్రూ అప్ చార్జీలు వేసి ప్రజలపై వారం మోపవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారన్నారు. వీలైనంతవరకు తగ్గించుకుంటూ రావాలని సూచించారన్నారు.తొలిసారిగా దేశ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ట్రూ అప్ చార్జీలు కాకుండా ట్రూ డౌన్ 13 పైసలు తగ్గించి ప్రజలకు మేలు చేస్తున్నామన్నారు ఇంకా రానున్న రోజుల్లో మరింతగా ట్రూ డౌన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు ఇండ్లపైన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ప్రభుత్వంఅత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.ముఖ్యంగా 78 వేల రూపాయల వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, బీసీలకు అయితే మరో 20 వేల రూపాయలు రాయితీ అదనంగా ఇస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీలకు నూరు శాతం రాయితీ ఇచ్చి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇందుకోసం టెండర్లు కూడా పూర్తి చేసామన్నారు. త్వరలో వాటిని మొదలుపెడతామన్నారు.గన్నవరం నియోజకవర్గంలో 10 వేల సోలార్ రూఫ్ టాప్ల ఏర్పాటు చేయుటకు శాసనసభ్యులు చొరవ చూపాలన్నారు.రైతులకు కూడా పీఎం సూర్య ఘర్ ద్వారా పగటిపూటనే 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామనిఇందుకోసం కూడా టెండర్లు పిలిచామన్నారు. వ్యవసాయ పనులు పూర్తయ్యాక వేసవికాలంలో చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఇంకా విద్యుత్ శాఖలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చి రానున్న రోజుల్లో ట్రూ అప్ చార్జీలు అనేదే లేకుండా చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ మాట్లాడుతూ ప్రస్తుతం గన్నవరం మండలానికి చాలా దూరంలో ఉన్న గుణదల 220/132/33 కెవి విద్యుత్ కేంద్రం, గంగూరు విద్యుత్ ఉపకేంద్రము నుండి విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. దీనివలన కొన్ని లో వోల్టేజ్ సమస్యలు వస్తున్నాయన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయముతో పాటు గృహ అవసరాలకు దృష్టిలో ఉంచుకొని అధిక స్థాయి వోల్టేజ్ సామర్థంతో నేడు 132/3 కెవి గన్నవరం విమానాశ్రయం విద్యుత్ ఉపకేంద్రాన్ని 31 కోట్ల రూపాయల వ్యయంతో నెలకొల్పామన్నారు.గన్నవరం, విజయవాడ గ్రామీణ, కంకిపాడు మండలాల పరిధిలో గృహ సర్వీసులు 62 వేలు, వాణిజ్య సర్వీసులు 18, వేలు, పారిశ్రామిక సర్వీసులు 2 వేలు, వ్యవసాయ సర్వీసులు 6వేలు మొత్తం సుమారు 88 వేల సర్వీసులు లబ్ధి పొందుతున్నాయన్నారు. దీంతో గంగూరు విద్యుత్ ఉపకేంద్రంపై లోడ్ కూడా తగ్గుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఉద్దేశంతో ఉన్నారన్నారు.ఇందులో భాగంగానే ట్రాన్స్లేషన్ నష్టాలు రాకుండాలని రాకుండా ఉండేందుకు వాణిజ్య రంగాల్లో అవసరాలను గుర్తించి కొత్తగా విద్యుత్ ఉప కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారురాష్ట్ర ప్రభుత్వ విప్ గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని పురుషోత్తమ పట్నం 70 సంవత్సరాల కిందట స్వాతంత్రం రాకమ-నుపే విద్యుత్తు లైన్ ఉండేదని శాసనసభలో ప్రస్తావించామన్నారు. దాన్ని ఒకసారి మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిశీలించాలని కోరుతున్నామన్నారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో విద్యుత్ సమస్యతో పరిశ్రమలు ఇబ్బందులు పడుతున్నాయని చెప్పిన వెంటనే ఇంధనశాఖ మంత్రివర్యులు స్పందించి 132/33 కెవి విద్యుత్ కేంద్రం మంజూరుకు ఆమోదం తెలిపినందుకు మంత్రికి, ప్రధాన కార్యదర్శికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు అలాగే రామవరప్పాడు లో రెండు 32 కెవి విద్యుత్ ఉప కేంద్రాలు, బాపులపాడు లో ఒక విద్యుత్ కేంద్రం అడిగిన వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తన నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, విద్యుత్ ఉప కేంద్రాలకు స్థలాల కేటాయింపులో భూ సమస్య ఉందన్నారు. కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి త్వరగా విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డైరెక్టర్లు ఏ కె వి భాస్కర్, జే వి రావు, వెంకట రమణమూర్తి, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్ కే రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ సు-దీవన్, ఎస్.ఈ. భాగ్యరాజ్, ఈ ఈ జయకర రాయ్, గన్నవరం తహసిల్దారు శివయ్య పలువురు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే తెలుగు జాతి గొప్ప శక్తిగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

చంద్రశేఖర్ మాట్లాడుతూ సాంప్రదాయ సంగీత రూపాలను గ్రంథలను తెలుసుకునేందుకు తెలుగు భాష తలుపులు ఎప్పుడూ తెరుచుకునే వుంటాయని, తెలుగును ఇంటి నుంచే కాపాడుకోవాలని కోరారు. అమెరికాలో వున్న తాను మూలాలను మరచిపోలేదు, భాషను మరచిపోలేదని చెప్పారు. ఎవరైనా తెలుగు భాషను మరచిపోవడం మ-మ్మాటికీ తప్పు అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తొలి గురువులుగా తెలుగు భాష పిల్లలకు నేర్పించాలని సూచించారు. కంప్యూటర్ యుగంలో తెలుగు మరచిపోకుండా ఒక ఉద్యమం లా కృషి చేసి తెలుగు భాష వ్యాప్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆంగ్ల మోజు వదలి తెలుగు భాష పై ప్రేమను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. సెల్ ఫోన్ లో వంటకాలు చూస్తూ వండే రోజులు వచ్చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరాణిక జానపద కళలను కాపాడుకుంటూ కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. స్కూళ్లలో తెలుగు భాష తప్పనిసరి చేయాలని, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ నాయకత్వంలో స్కూళ్లలో పౌరాణిక పద్యాలు నేర్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సభాధ్యక్షత వహించిన డా. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష తోరణంలా రాష్ట్రాన్ని మార్చాలని, వ్యాపార బోర్డులు అన్నీ తెలుగులో తప్పనిసరి ఉండేలా చూడాలని కోరారు. 52 దేశాల నుంచి తెలుగు ప్రతినిధులు, కవులు, భాషా ప్రేమికులు వేలాది మంది పాల్గొన్నారని, 25 వేల మంది విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తెలంగాణ పోలీస్ కంప్లైంట్స్ అథరిటీ చైర్మన్ బులుసు శివశంకరరావు, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు మహమ్మద్ నజీర్, జి.మాధవి, బి.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాజా వెంకట సుబ్రహ్మణ్యం, కోకా విజయలక్ష్మి శిష్య బృందం ప్రదర్శించిన తెలుగు తల్లి నృత్య రూపకం విశేషంగా ఆకట్టుకుంది.

# బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా ఆర్ వి

- ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, కోశాధికారిగా శివకృష్ణ
- ఆర్ వి ని ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు



**కందుకూరు, కలంకౌంటర్ :** స్కంధపురి బ్రాహ్మణ సేవాసమితి నియోజకవర్గం అధ్యక్షులుగా రావులకొల్లు వెంకటేశ్వర్లు (ఆర్ వి),కార్యదర్శిగా పిన్నంరాజు ప్రభాకరరావు, కోశాధికారిగా పచ్చవ శివకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం పట్టణంలోని బ్రాహ్మణ సేవ సమితి కార్యాలయములో సర్వసభ్య సమావేశం జరిగింది.2026-2028 సంవత్సరాలకు సంబంధించిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా కోవూరు గోపాల్,సహాయ కార్యదర్శిగా సోలా రాజశేఖర్ లతో పాటు కార్యవర్గ సభ్యులుగా మాగంటి గౌరి,మద్దాలి ఫణి,కందుకూరు శ్రీనివాసదీక్షతులు, అన్నలూరి శ్రీనివాసరావు,సూరపరాజు సుబ్బరామయ్య,పెట్లూరు వెంకటేశ్వర్లులను ఎన్నుకొన్నారు.

**ఆర్ వి ని ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు..**

కందుకూరు నియోజకవర్గం బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులుగా రావులకొల్లు వెంకటేశ్వర్లు( ఆర్ వి) ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కందుకూరు నగర ఆర్యవైశ్యులు ఆర్విని శాలువా ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బ్రాహ్మణ సంఘానికి మరిన్ని సేవలందించి అందరి మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డా చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కోటా కిషోర్ బాబు, కోట నరసింహం, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, ఇస్కాల మధు, రవ్వా శ్రీనివాసులు,తాతా లక్ష్మనారాయణ, గుర్రం అల్లూరయ్య, చిన్న అల్లూరయ్య (GCA), మురారి శెట్టి వెంకటేష్, వేమూరి సుధాకర్, ఓరుగంటి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించిన డిబిఎన్





**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షమ సంఘం అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి చలపాటి రవికుమార్,కోశాధికారి పూసర్ల రాజా , వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ చక్కా కేశవరావు, జిల్లా కో ఆర్డినేటర్లు కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

**నేను అండగా ఉంటా- దేవతి భగవన్నారాయణ..**

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షమ సంఘం నూతన కమిటీ కి అండగా ఉంటానని,సంక్షమం కోసం తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.అధ్యక్షడుగా ఎన్నికైన రవికుమార్ నిర్ణయాలు మెరుగైన విధంగా ఉండాలని ,తాను రవికుమార్ ను ఆశీర్వదిస్తున్నానని తెలిపారు.





# ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆత్మీయ కలయిక మరియు సర్వసభ్య సమావేశం దృశ్యాలు

–విజయవాడ, కలంకౌంటర్ :













# ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆత్మీయ కలయిక మరియు సర్వసభ్య సమావేశం దృశ్యాలు

–విజయవాడ, కలంకౌంటర్ :





















Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com